షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

1st Year Happy Work Anniversary.

Good for Health

Best for Readers

సంపుటి : 3 సంచిక : 105 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 20 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 105 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Monday 20 April 2026 PAGES : 8 PRICE : 3/-


## అన్నమయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలవ్వాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

'జలధార- జలహారతి' కార్యక్రమంపై సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులను అధికారులు సీఎంకు వివరించారు. జలధార ప్రాజెక్టుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను నోడల్ అధికారిగా సీఎం నియమించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందన్నారు. విద్యుత్ భారం తగ్గితే ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వాడవచ్చని చెప్పారు." జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి. అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులు పర్యవేక్షించాలి. నీటి సంరక్షణలో అన్నమయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలు కావాలి. జలధార-జలహారతిలో ప్రజలను భాగస్వాములను చేయాలి" అని సీఎం సూచించారు.

## చిన్నారి పునర్విక స్ఫూర్తితో 'ప్రాజెక్ట్ పునర్విక'..

మంత్రి నారా లోకేశ్ కీలక ప్రకటన

అరుదైన వ్యాధుల చిన్నారుల కోసం 'ప్రాజెక్ట్ పునర్విక'ను ప్రకటించిన మంత్రి లోకేష్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

అరుదైన జన్యుపరమైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు, వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ప్రాజెక్ట్ పునర్విక' పేరుతో ఓ కొత్త కార్యక్రమాన్ని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. కర్నూలు జిల్లాకు చెందిన 11 నెలల చిన్నారి పునర్వికకు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అందించిన ఘటన స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు."నిన్న 11 నెలల చిన్నారి పునర్వికకు రూ.16 కోట్ల విలువైన ప్రాణరక్షక ఇంజెక్షన్ ఇస్తుండగా పక్కనే నిలబడ్డాను. నా జీవితంలో నేను అనుభవించిన అత్యంత భావోద్వేగ క్షణాల్లో అదొకటి. ఒక చిన్నారి, ఒక బలహీనమైన శరీరం.. కదలడానికి, పెరగడానికి, ▶మిగతా 2లో

## నేడు చంద్రబాబు పుట్టినరోజు...

### అన్న క్యాంటీన్ల కు రూ.76 లక్షల విరాళం ఇచ్చిన నారా భువనేశ్వరి

ఏప్రిల్ 20న పుట్టినరోజు జరుపుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచితంగా భోజనం

ఈ ఏడాది మీ పుట్టినరోజు బహుమానం ఇదే"

అంటూ ఆమె చంద్రబాబుకు భువనేశ్వరి విషెస్

అర్ధాంగిని అభినందించిన సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

రాష్ట్రంలో పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు, అన్నం పెట్టే అమ్మను తలపిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి అన్నారు. రేపు (ఏప్రిల్ 20) ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆమె అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ విరాళంతో రేపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో పేదలకు ఉచితంగా భోజనం అందించనున్నారు. శనివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో అన్న క్యాంటీన్ సీఈవోకు ఆమె చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించడం ఎంతో గొప్ప విషయమన్నారు. కేవలం రూ.5 లకే అత్యంత పరిశుభ్రమైన ▶మిగతా 2లో

## చంద్రబాబు బర్త్ డే సీడీపీ విడుదల చేసిన నారా లోకేష్

- ▶చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా సీడీపీ విడుదల
- ▶సోషల్ మీడియా ద్వారా ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్
- ▶టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ తొలి సందడి
- ▶పార్టీలో రెండో స్థానానికి లోకేష్ ప్రమోషన్ పై విశ్లేషకుల ఆసక్తి
- ▶పాలనపై చంద్రబాబు దృష్టి పెట్టేందుకే పార్టీలో ఈ మార్పులని అంచనా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 76వ పుట్టినరోజు (ఏప్రిల్ 20) సందర్భంగా ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఒక కామన్ డిస్‌ప్లే పిక్చర్ (సీడీపీ)ని విడుదల చేశారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడైన తర్వాత లోకేష్ ఈ సీడీపీని ఆవిష్కరించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది."మన నాయకుడు ఎన్‌సీబీఎన్ గారి పుట్టినరోజు గౌరవార్థం ఈ సీడీపీని అధికారికంగా విడుదల చేయడం గర్వంగా ఉంది" అని లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. చజదీచీంఅతీదీఅతీష్ట్రుఝఎజణూ అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు. ఈ సీడీపీ విడుదలతో టీడీపీ శ్రేణులు, అభిమానులు సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చుకుంటూ చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవలే తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ కు కీలక పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. పార్టీ చరిత్రలోనే తొలిసారిగా 'జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్' అనే పదవిని సృష్టించి, ఆ బాధ్యతలను లోకేష్ కు అప్పగించారు. ఈ నియామకంతో పార్టీలో లోకేష్ రెండో అత్యంత శక్తివంతమైన నేతగా, కార్యాచరణ అధిపతిగా మారారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు వీలుగా, పార్టీ వ్యవహారాలను నడిపించే బాధ్యతను లోకేష్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ▶మిగతా 2లో

## ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్ నౌకలకోసం వేట అమెరికా వ్యూహం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 19)

హర్మూజ్ జలసంధి వద్ద కొరకరాని కొయ్యగా మారిన ఇరాన్‌ను లొంగదీసుకొనేందుకు అమెరికా మరో వ్యూహాన్ని తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్‌కు సంబం ధించిన వాణిజ్య నౌకలు, చమురు ట్యాంకర్లు ఎక్కడున్నా సీజ్ చేయాలనే వ్యూహంపై కసరత్తు చేస్తోంది. ఇరాన్ పోర్టులను దిగ్బంధించిన అమెరికా.. దాని జలరవాణా వ్యవస్థను కూడా దెబ్బతీయాలని భావిస్తోంది. ఇరాన్‌కు అవసరమైన మెటీరియల్ సరఫరా చేసే నౌకలు.. ఇరాన్ చమురును తరలించే ట్యాంకర్లు అమెరికా రాడార్లలోకి రానున్నాయి. దీంతో ఉద్రిక్తతలు పశ్చి మాసియాను దాటి ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా వ్యాపించే అవకాశం ఉంది. ఇరాన్ నౌకలు నిన్న నౌకలపై కాల్పులు జరిపిన నేపథ్యంలో ఈ ప్రతిపాదనలు బయటకు రావడం విశేషం. పశ్చిమాసియాకు దూరంగా ఉన్న ఇరాన్ వాణిజ్య నౌకలపై దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకోవడానికి పెంటగాన్ సిద్ధమవుతోందని అమెరికా మీడియాలో కథనాలు పేర్కొన్నాయి. ఈ వ్యూహం ఇరాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి సృష్టిస్తుందని అమెరికా అంచనావేస్తోంది.హర్మూజ్‌లో ఇప్పటి వరకు అమెరికా 23 నౌకలను అడ్డుకొంది. వీటిల్లో ఆయుధాలు లేదా చమురు ఉండే అవకాశం ఉందని అనుమానిస్తోంది. ▶మిగతా 2లో



## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది: గోరంట్ల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడిగా మూడోసారి తనకు అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కృతజ్ఞతలు తెలిపారు. "తెదేపా పార్టీ కోసం కృషి చేస్తోన్న నాకు సమున్నత గౌరవం ఇచ్చారు. వైకాపా హయాంలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పోలవరం, అమరావతి నిర్మాణాల్లో కేంద్రం ▶మిగతా 2లో

## రంగులు మార్చడంలో నరేంద్ర మోదీజీ అభినవ ఊసరవెల్లి

ప్రధానిపై షర్మిల ఫైర్

మహిళా బిల్లుపై ప్రధాని మోదీ రంగులు మారుస్తున్నారని షర్మిల విమర్శ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినవ ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నారని, 33 శాతం రిజర్వేషన్ల అమలుకు అసలు ద్రోహి ఆయనేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నారీశక్తి ముసుగులో డీలిమిటేషన్ బిల్లును తెరపైకి తెచ్చిన కపట సూత్రధారి మోదీ అని, ఇప్పుడు ప్రతిపక్షాలపై పెడబొబ్బలు పెడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆమె విమర్శించారు. సోషల్ మీడియాలో ఆమె స్పందిస్తూ.. "2023లో పార్లమెంట్ ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే ▶మిగతా 2లో

## మా హక్కులు కాదనడానికి ఆయనెవరు? ట్రంప్ పై ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫైర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 19)



ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ హక్కులను కాలరాయడానికి ట్రంప్ ఎవరు అని ఆయన సూటిగా ప్రశ్నించారు."ఇరాన్ తన అణు హక్కులను ఉపయోగించకూడదని ట్రంప్ అంటున్నారు. కానీ ఏ నేరం కింద ఈ మాట చెబుతున్నారో వెల్లడించడం లేదు. ఒక దేశం హక్కులను లాక్కోవడానికి ఆయన ఎవరు?" అని పెజెష్కియన్ నిలదీశారు. ఈ వ్యాఖ్యలను ఆదివారం ఇరానియన్ స్టూడెంట్ న్యూస్ ఏజెన్సీ ప్రచురించగా, రాయిటర్స్ వార్తా సంస్థ నివేదించింది. ఇరాన్ తన ▶మిగతా 2లో

## విజయవాడ నుంచి హజ్ యాత్రకు చివరి బృందం.. జెండా ఊపి సాగనంపిన మంత్రి ఫరూఖ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

ఆంధ్రప్రదేశ్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే రెండో, చివరి బృందం ఆదివారం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సౌదీ అరేబియాకు బయల్దేరింది. ▶మిగతా 2లో



## కాంగ్రెస్ పార్టీని మహిళలు క్షమించరు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 19)

కాంగ్రెస్ పార్టీని, వారి మిత్ర పక్షాలను మహిళలు క్షమించరని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. బిల్లును అడ్డుకొని మహిళలకు తీరని అన్యాయం చేశారని తెలిపారు. దిల్లీలో కేంద్ర మంత్రులు, కూటమి నేతలు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2029లోగా మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేసేందుకు కేంద్రం ప్రయత్నించిందని అన్నారు. సమాజంలో తమ సత్తా చాటాలని మహిళలు ఎదురు చూస్తున్నారని తెలిపారు." తమ హక్కుల కోసం మహిళలు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. 2023లోనే నారీశక్తి వందన్ అధినియం తెచ్చాం. అందరూ మద్దతిచ్చారు. మహిళా బిల్లుకు సాంకేతికంగా ▶మిగతా 2లో

## దామచర్ల జనార్ధన్‌రావు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

నామినేని కిరణ్, లక్ష్మీనారాయణ, ఆదినారాయణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)**

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ఆయన సతీమణి నాగసత్య లతకి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు సీనియర్ టిడిపి నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ,15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, డాక్టర్ నామినేని కిరణ్, యాలటూరి రవి, షేక్ సిద్ధిక్ (బబ్లు), తదితర టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## కరేడు గ్రామంలో ఘనంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 19)**

మండలంలోని కరేడు గ్రామంలో ఆదివారం పివిఆర్ ఫౌండేషన్ అమృత ధార దగ్గర ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ అలాగే బస్టాండ్ చలేంద్రం దగ్గర మజ్జిగ పంపిణీ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు నేలటూరి ఆదాం, నీటి చెరువు ప్రెసిడెంట్ మెట్ట శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు సుంకర చెంచు రామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, బిజెపి శివకుమారి, సంకే పాల్, చంద్రావు, కోమట్ల వెంకట్రాంరెడ్డి, పెల్లేటి వెంకటరామిరెడ్డి, గుమ్మడి శీను, చిట్టా ప్రభాకర్, రాగలగడ్డ శ్రీను, కృష్ణ, నాంచార్లు, శ్రీధర్, వడ్డే బ్రహ్మయ్య, కిట్టు, మన్మోహన్, కత్తి శ్రీహరి, రమణమ్మ, కోటేశ్వరమ్మ, నాంచారమ్మ, పోలిరెడ్డి పాల్గొన్నారు.

**మొదటిపేజీ తరువాయి**

## చంద్రబాబు బర్త్ డే సీడీపీ విడుదల చేసిన నారా లోకేష్

యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే వ్యూహంలో ఇది కీలక అడుగుగా పలువురు చూస్తున్నారు. ప్రస్తుతం లోకేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవైపు మంత్రిగా, మరోవైపు పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన లోకేష్... తన తండ్రి పుట్టినరోజు సందర్భంగా సీడీపీని విడుదల చేయడంతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

## చిన్నారి పునర్విక స్ఫూర్తితో ‘ప్రాజెక్ట్ పునర్విక’..

జీవించడానికి నిశ్శబ్దంగా పోరాటం చేస్తోంది. గత కొన్ని వారాలుగా పునర్విక కథ కేవలం ఒక వైద్య వార్తగా మిగిలిపోలేదు. కోట్లాది మందికి అదొక ఉద్వేగభరితమైన అంశంగా మారింది. దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రార్థనలు, విరాళాలతో ముందుకొచ్చారు. ఎందుకంటే, ప్రతి ఒక్కరూ ఆ చిన్నారిలో తమ సొంత బిడ్డను చూసుకున్నారు. ఈ విషయం గురించి నేను మొదటిసారి విన్నప్పుడు, ఒక్క ఇంజెక్షన్‌కు రూ. 16 కోట్లా అని నేను నిశ్చేష్టుడినయ్యాను. కేవలం ఒక పాపకు సహాయం చేయడంతో ఆగిపోవాలని నేను అనుకోలేదు. ఈ సమస్య లోతుపాతులను అర్థం చేసుకోవాలనుకున్నాను. ఈ మందు ఎలా తయారవుతుంది, ఎక్కడి నుంచి వస్తుంది, దాని ధర ఎందుకంత ఎక్కువ, భారతదేశానికి ఎలా దిగుమతి అవుతుంది వంటి ప్రతి విషయాన్ని నేను స్వయంగా తెలుసుకోవడం ప్రారంభించాను. ఈ ప్రయాణంలో నాకు ఎంతో మంది వైద్యులు, నిపుణులతో మాట్లాడే అవకాశం కలిగింది. వారిలో, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంకు చెందిన డాక్టర్ రమేష్ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నారు. అరుదైన వ్యాధులపై ఆయనకున్న పరిజ్ఞానం అద్భుతం. ఆయన నిబద్ధత కేవలం వృత్తిపరమైనది కాదు, అది వ్యక్తిగతమైనది. ఏదైనా మార్పు తేవాలన్న ఆయన తపన స్పష్టంగా కనిపించింది.

నిన్నటి వరకు నేను పునర్వికను కలవలేదు. కానీ, చివరకు ఆ చిన్నారిని చూసినప్పుడు నా మనసు బరువెక్కింది. అంత చిన్న వయసులో అంత గట్టిగా పోరాడుతున్న ఆమెను చూశాక, ఇది ఒక్క చిన్నారి సమస్య కాదని అర్థమైంది. మన దేశంలో అరుదైన జన్యుపరమైన వ్యాధులతో నిశ్శబ్దంగా పోరాడుతున్న వేలాది మంది పిల్లల కథ ఇది. నిన్న డాక్టర్ రమేష్ అరుదైన వ్యాధులపై నాకు ఒక వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. వీటి చికిత్సకు లక్షలు, కోట్లు ఖర్చవుతాయి. చాలా కుటుంబాలు వాటిని భరించలేవన్నది కఠిన వాస్తవం.

పునర్విక అదృష్టవంతురాలు. మరి మిగతా వారి సంగతేంటి? ఈ ప్రశ్న నన్ను వెంటాడింది. అందుకే, ఈ రోజు నేను ఒక ముందడుగు వేయాలనుకుంటున్నాను. “ప్రాజెక్ట్ పునర్విక”ను ప్రకటిస్తున్నాను.

ఈ కార్యక్రమం ద్వారా:

అరుదైన వ్యాధులపై విధానపరమైన మద్దతు కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.

ఖరీదైన చికిత్సల ఖర్చు తగ్గించడానికి గ్లోబల్ ఫార్మా కంపెనీలతో చర్చిస్తాం.

దేశీయంగా మందుల తయారీకి భారత ఫార్మా కంపెనీలు, వైద్యులతో కలిసి పనిచేస్తాం.

ప్రజల్లో అవగాహన పెంచి, ఏ కుటుంబం ఒంటరిగా పోరాడకుండా ఒక సహాయ వ్యవస్థను నిర్మిస్తాం.

పునర్వికకు జీవితంలో రెండో అవకాశం లభించింది. మరెందరో చిన్నారులకు ఆ అవకాశం దక్కేలా మనం చూడాలి. ఎందుకంటే, తల్లిదండ్రుల ఆర్థిక స్థోమతను బట్టి ఏ బిడ్డ భవిష్యత్తు ఆధారపడకూడదు. కలిసికట్టుగా మనం ఇది సాధించగలం. కచ్చితంగా సాధిస్తాం” అని లోకేశ్ వివరించారు. ఇకపై, ‘ప్రాజెక్ట్ పునర్విక’ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అరుదైన వ్యాధులతో బాధపడే చిన్నారులందరికీ ప్రభుత్వమే అండగా నిలుస్తుంది. వారికి అవసరమైన ఖరీదైన ఇంజెక్షన్లు, మందులు, ఆర్థిక సహాయాన్ని ఈ ప్రాజెక్ట్ కింద అందిస్తారు. లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆయన పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## విజయవాడ నుంచి హజ్ యాత్రకు చివరి బృందం.. జెండా ఊపి సాగనంపిన మంత్రి ఫరూఖ్

రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ ఈ బృందానికి జెండా ఊపి శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం 177 మంది యాత్రికులు ఈ విడతలో పవిత్ర యాత్రకు పయనమయ్యారు. వారి ప్రయాణం విజయవంతంగా, ప్రశాంతంగా సాగాలని మంత్రి ఆకాంక్షించారు. శనివారం తొలి విడతలో 156 మంది యాత్రికులు బయల్దేరిన విషయం తెలిసిందే. దీంతో విజయవాడ నుంచి రెండు విడతల్లో కలిపి మొత్తం 333 మంది యాత్రికులు హజ్ యాత్రకు వెళ్లారు. యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలోని ఎస్ఎం కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక హజ్ క్యాంపు నుంచి వీరంతా విమానాశ్రయానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యాత్రికుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు ఘనంగా చేశామని తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి పవిత్ర యాత్రలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి స్థలం కేటాయించారని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో భవిష్యత్తులో యాత్రికుల సంఖ్యను ఐదు రెట్లు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సౌదీలో ఎండల తీవ్రత దృష్ట్యా యాత్రికులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సమయపాలన పాటించాలని, వసతి కేంద్రాల్లో గ్యాస్ స్టవ్‌ల వాడకంపై నిబంధనలను తప్పక పాటించాలని హితవు పలికారు. ఈ ఏడాది ఏపీ నుంచి మొత్తం 2,005 మంది హజ్ యాత్రకు వెళ్తుండగా, మిగిలిన వారు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షరీఫ్, హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ పాషా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఓ

## నేడు చంద్రబాబు పుట్టినరోజు...

వాతావరణంలో, గౌరవంగా భోజనం అందించడం అభినందనీయమని కొనియాడారు. రోజువారీ కూలీలు, నిరుపేదలు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందుతున్నారని, ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. చంద్రబాబు పుట్టినరోజున పేదల కడుపు నింపే కార్యక్రమానికి విరాళం ఇవ్వడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కన్నా మించిన సంతృప్తి మరొకటి ఉండదని, తాను పలు సందర్భాల్లో అన్న వితరణలో పాల్గొన్నప్పుడు కలిగిన అనుభూతిని గుర్తుచేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా కూడా 12 ఏళ్లుగా ఏటా తిరుమల అన్నప్రసాదానికి రూ. 44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని ఆమె ప్రస్తావించారు. “ఈ ఏడాది మీ పుట్టినరోజుకు మేమిచ్చే బహుమానం ఇదే” అంటూ ఆమె చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మరోవైపు, తన పేరు మీద అన్న క్యాంటీన్లకు ఒక రోజు అన్నదానానికి భారీ విరాళం ఇచ్చిన అర్ధాంగి భువనేశ్వరిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రాష్ట్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఒక గొప్ప యజ్ఞంలా ముందుకు తీసుకెళుతున్నాం. తిరుమలలో భక్తుల సహకారంతో నాలుగు దశాబ్దాలుగా అన్నదానం జరుగుతోంది. అదే స్ఫూర్తితో అన్న క్యాంటీన్ల సేవలను మరింత విస్తరించాలి” అని అన్నారు.

నాణ్యతను పాటిస్తూ, పవిత్రంగా, గౌరవంగా ఆహారం అందించే ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చేందుకు ప్రజలు ముందుకు రావాలని, తద్వారా ఈ కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయక బ్రాండ్‌గా మారాలని ఆకాంక్షించారు.

## ప్రపంచ వ్యాప్తంగా ఇరాన్ నౌకలకోసం వేట అమెరికా వ్యూహం

ప్రస్తుతం ఇరాన్ రోజుకు 16లక్షల బ్యారెళ్ల చమురును విక్రయిస్తోంది. వీటిల్లో అత్యధికంగా చిన్న రిఫైనరీల ద్వారా విక్రయిస్తోంది. ఈ క్రమంలో ఇరాన్ నౌకలు, కంపెనీలు, వ్యక్తులపై కొత్త ఆంక్షలను కూడా అమల్లోకి తీసుకొచ్చారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది: గోరంట్ల

ఎంతో సహకరిస్తోంది. వైకాపా మాజీ ఎంపీ భరత్ చేస్తోన్న తప్పుడు ప్రచారాలు ఆపాలి. గతంలో తెదేపా హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను భరత్ ఆపేశారు. రాజమహేంద్రవరంలో ప్రస్తుతం రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. జగన్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం ఏ మాత్రం లేదు” అని అన్నారు.

## రంగులు మార్చడంలో నరేంద్ర మోదీజీ అభినవ ఊసరవెల్లి

అమలు చేయకుండా, దానికి నియోజకవర్గాల పునర్విభజనతో లింకు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది? మళ్లీ సవరణ బిల్లు తెచ్చి, ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని బీద ఏడుపులు ఎందుకు? రాజకీయ స్వలాభం కోసం విపక్షాలపై శాపనార్థాలు పెట్టడం దేనికి?” అని ప్రధానిని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీకి మహిళల ఆత్మగౌరవంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ‘నారీ శక్తి వందన్ అధినియమ్-2023’ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌తో ఎలాంటి సంబంధం లేకుండా ప్రస్తుతమున్న 543 పార్లమెంట్ స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు పాటించాలని కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అత్యంత శాస్త్రీయంగా జరగాలని షర్మిల అభిప్రాయపడ్డారు. “ముందుగా 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి రావాలి. ఆ తర్వాత కులగణన జరిపి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల జనాభా తేల్చాలి. ఈ గణాంకాల ఆధారంగానే డీలిమిటేషన్‌లో రిజర్వేషన్లు కేటాయించాలి. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలి. చిన్న రాష్ట్రాల వాదనలను పరిగణనలోకి తీసుకొని ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలి. బీజేపీకి దమ్ముంటే 2029 ఎన్నికలలోపు ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలి” అని ఆమె సవాల్ విసిరారు. “శాశ్వత అధికారం కోసం రాజ్యాంగాన్ని మార్చాలన్న బీజేపీ కుతంత్రాన్ని అడ్డుకోవడంలో విపక్షాలు విజయం సాధిస్తే, ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు మహిళలను అడ్డుపెట్టుకుని మోదీ మాట్లాడటం సిగ్గుచేటు. 2029 ఎన్నికల్లో లబ్ధి కోసం రాష్ట్రాల సమైక్యతను దెబ్బతీయాలని చూస్తే విపక్షం గుణపాఠం చెబుతుంది” అని షర్మిల హెచ్చరించారు. చేతనైతే మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేసి చూపాలని, శాస్త్రీయ పద్ధతిలో పునర్విభజన చేపట్టాలని ప్రధాని మోదీకి, మతతత్వ బీజేపీకి, ఎన్డీఏ పక్షాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున సవాల్ విసురుతున్నానని ఆమె స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీని మహిళలు క్షమించరు: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

కొన్ని సవరణలు అవసరమై తీసుకువచ్చాం. రెండ్రోజులపాటు అన్ని పార్టీల నేతలు మాట్లాడారు. విపక్ష నేతలకు మహిళలంటే ఎంత వ్యతిరేకత ఉందో అర్థమైంది. మహిళా బిల్లును వీగిపోయేలా చేసేందుకు రాజకీయ కుట్రలు పన్నారు. తాజాగా తీసుకొచ్చిన బిల్లు ప్రకారం.. ప్రతిచోటా 50 శాతం సీట్లు పెరుగుతాయి. మహిళా బిల్లును అడ్డుకునేందుకు అనేక మెలికలు పెట్టారు. బిల్లుకు సవరణ చేసి తెస్తామని అమిత్ షా చెప్పినా వినలేదు. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు ఇష్టం లేదు. దేశంలోని మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలనే బిల్లు తెచ్చాం.

డీలిమిటేషన్‌ను ఎందుకు అడ్డుకుంటున్నారో విపక్షాలు స్పష్టంగా చెప్పాలి. గతంలో నాలుగుసార్లు డీలిమిటేషన్ చేశారు. ఇవాళ కొత్తేం కాదు. 1971 జనాభాలెక్కల ప్రకారం 550 సభ్యులు ఉండాలని అప్పటి నేతలు చెప్పారు. ఇప్పుడు దేశంలో 140 కోట్లమంది ప్రజలు ఉన్నారు. సీట్లు పెంచాలా? వద్దా? ఇవాళ కొన్ని లోక్‌సభ స్థానాల్లో 40 లక్షల మంది ప్రజలు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లులో కూడా మీరు డీలిమిటేషన్ పెట్టారు కదా. గతంలో మీరు చేసిన ప్రకారమే డీలిమిటేషన్ చేస్తున్నాం. మేం ఏమీ మార్చలేదు. డీలిమిటేషన్ కమిషన్ చెప్పినట్లే సీట్లు పెరుగుతాయి. ఎందుకు భయపడుతున్నారు? ప్రజలను మభ్యపెట్టేందుకు ఏదేదో చెబుతున్నారు. సాంకేతిక విషయాలు ప్రజలు పట్టించుకోరని అనుకుంటున్నారు. మహిళలకు న్యాయం చేసేంత వరకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రయత్నాలు ఆపదు ” అని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## మా హక్కులు కాదనడానికి ఆయనెవరు? ట్రంప్ పై ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫైర్

అణు సాంకేతికతను వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు వాషింగ్టన్‌కు ఎలాంటి చట్టపరమైన హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా చర్యలు ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని వాదించారు.

కాగా, తాత్కాలిక కాల్పుల విరమణ బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో పెజెష్కియన్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తమ అణు హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని ఇరాన్ తేల్చిచెబుతోంది. మరోవైపు, వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య అణు ఒప్పందం సహా పలు అంశాలపై రేపు మరో దఫా చర్చలు జరగవచ్చని తెలుస్తోంది. అయితే ఈ చర్చల వల్ల పెద్దగా ఉపయోగం లేదని, ఇరు పక్షాల మధ్య ఇంకా చాలా అంతరాలు ఉన్నాయని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ శనివారం రాత్రి తెలిపారు.

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 19)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆకాంక్షించారు. పవన్ కల్యాణ్‌కి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురవ్వడం బాధాకరం. ఆయనకు శస్త్రచికిత్స విజయవంతమైందని తెలియడం ఉపశమనం కలిగించింది. భగవంతుని ఆశీస్సులతో ఆయన అతి త్వరలోనే పూర్తి ఆరోగ్యవంతుడై, మళ్లీ ప్రజా క్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నాను. కోట్లాది మంది ప్రజల ఆశీస్సులు ఆయనకు ఎల్లప్పుడూ తోడుంటాయి అని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ త్వరగా కోలుకుని, రాష్ట్ర పాలనలో మళ్లీ చురుకైన పాత్ర పోషించాలని ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు ఆశాభావం వ్యక్తం చేశారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
20.04.26 సోమవారం


# ప్రజా సేవలో ముందుంటాం

## అణచివేతకు భయపడం



**వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా పై అక్రమ కేసులు నమోదు**
**ఎర్రగొండపాలెం పీఎస్ వద్ద ఉద్రిక్తత**
**అక్రమ కేసులు నమోదు చేయటం పై**
**వైయస్ఆర్సీపీ నేతల ఆగ్రహం**
**ర్యాలీగా పిఎస్‌కు చేరుకున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలు**
**అక్రమ కేసులపై పోలీసులను ప్రశ్నించిన**
**ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 19)

యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వైసీపీ నాయకులతో కలిసి ఆదివారం పోలీస్ స్టేషన్‌కు వెళ్ళారు. రాజకీయ కక్షసాధింపు చర్యల్లో



భాగంగానే తమ కార్యకర్తల పై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది అధికార పార్టీ టీడీపీకి కొమ్ము

4

# మైనర్ డ్రైవింగ్ పై చట్టపరమైన చర్యలు

**తల్లిదండ్రులు, వాహన యజమానులకు కీలక సూచనలు**
**ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**
**మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే**
**యజమానులు, తల్లిదండ్రులపై చర్యలు**
**పిల్లల భద్రతే లక్ష్యం**
**మైనర్ డ్రైవింగ్‌ను కట్టడి చేయాలి**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్కాపురం, ఏప్రిల్ 19)

వేసవి సెలవుల నేపథ్యంలో ప్రకాశం, మార్కాపురం జిల్లాల ప్రజలు సురక్షితమైన ప్రయాణాలు సాగించాలని, ముఖ్యంగా వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు కోరారు. ఈ మేరకు వాహనదారులు , తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సూచనలు తెలియచేశారు. వేసవి సెలవుల్లో మైనర్లు (18 ఏళ్ల లోపు వారు) సరదా కోసం ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పూర్తిగా అవగాహన లేకుండా వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులు , తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీ జరిమానాలు, జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ఎక్కడికి వెళ్తున్నారు, ఏమి చేస్తున్నారు అనే విషయాలపై పర్యవేక్షణ అవసరమని సూచించారు. హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటించడం వంటి విషయాల్లో చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలని తెలిపారు. మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి వాహనాలు ఇవ్వకుండా కట్టడి చేయాలని, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ తెలియచేశారు. రద్దీ సమయాల్లో లేదా ట్రాఫిక్ జామ్‌ల సమయంలో వాహనదారులు సహనం కోల్పోయి రాంగ్ రూట్‌లో వెళ్లడం, అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం చేయకూడదని సూచించారు. వరుస క్రమంలో వేచి ఉండి ట్రాఫిక్ క్లియర్ అయ్యే వరకు పోలీసులకు సహకరించాలని కోరారు.

సుదూర ప్రయాణాలకు బయలుదేరే ముందు వాహనం టైర్లు, బ్రేకులు, ఇంజిన్ పరిస్థితిని తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ హైవేలపై వాహనాలను నిలపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. అతివేగం, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. పిల్లల భద్రతే లక్ష్యంగా మైనర్ డ్రైవింగ్‌ను కట్టడి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 19)

మార్కాపురంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజే యాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు.





# వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్‌లో సత్తా చాటిన చీరాల ఒన్ టౌన్ సీఐ సూరేపల్లి సుబ్బారావు

**200 మీటర్ల పరుగు పందెంలో అద్భుత ప్రదర్శనతో గోల్డ్‌మెడల్**

(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 19)

థాయిలాండ్ వేదికగా జరిగిన 2026 వరల్డ్ మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్‌లో భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు చీరాల ఒకటవ పట్టణ సీఐ సూరేపల్లి సుబ్బారావు. 200 మీటర్ల పరుగు పందెంలో అద్భుత ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సాధించిన చీరాల ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూరేపల్లి సుబ్బారావు యాదవ్‌కి పలువురు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం కేవలం వ్యక్తిగత ఘనత కాదని, భారతదేశానికి కూడా గర్వకారణమని పలువురు కొనియాడారు. యువతకు స్ఫూర్తిదాయకంగా కష్టపడితే ఏదైనా సాధ్యమే అనే నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. మీ పట్టుదల, శ్రమ, క్రమశిక్షణకు ఇదే గొప్ప గుర్తింపన్నారు. పోలీస్ సేవలోనే కాకుండా క్రీడల్లో కూడా దేశానికి కీర్తి తీసుకురావడం నిజంగా గొప్ప విషయమన్నారు. ఇలానే మరెన్నో విజయాలు సాధించి భారత దేశం పేరును అంతర్జాతీయ స్థాయిలో మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# మీ సేవా నిర్వాహకుల ఉమ్మడి ప్రకాశం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



## అధ్యక్షుడిగా సానికొమ్ము వెంగళరెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 19)

నూతన రాష్ట్ర మీసేవ కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా మీసేవ నిర్వాహకులందరూ కలిసి పొదిలి పట్టణంలోని సూరి కళ్యాణ మండపం నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా నూతన కమిటీనీ ఏర్పాటు చేయటం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా సానికొమ్ము వెంగళరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా సురేష్, జనరల్ సెక్రటరీగా చిరంజీవి, సెక్రటరీగా మారాబత్తిని వెంకట సురేష్, శేఖర్, ట్రెజరర్‌గా రామాంజనేయులు, స్టేట్ కమిటీ సభ్యులుగా అవ్వారి వెంకట రాయలుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు రాము మాట్లాడుతూ మీసేవ నిర్వాహకుల సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ వలన మీసేవ నిర్వాహకులు ఎన్నో కష్టాలు అనుభవించామన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి మీసేవ నిర్వాహకుల సమస్యలు తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూతన రాష్ట్ర మీసేవ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాము, జనరల్ సెక్రటరీ సురేష్, ట్రెజరర్ రమణారావు, యాసిన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా మీసేవ ప్రతినిధులు పాల్గొన్నారు.

(తరువాయి 4లో...)






## మీ సేవా నిర్వాహకుల ఉమ్మడి ప్రకాశం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



## పజా సేవలో ముందుంటాం అణచివేతకు భయపడం

కాయటం మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రజాస్వామ్య పరిపాలనలో అరాచకాలు, అక్రమాలు, దోపిడీలు చేసేవారికి అండగా ఉండి ప్రతిపక్షం పై ఎలాంటి ఆధారాలు లేని ఆరోపణలతో కేసు నమోదు చేయటం మంచి పద్ధతి కాదని పోలీసుల పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

**ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా కార్డన్ సెర్చ్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)**

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా 'ఆపరేషన్ వజ్రప్రహార్' లో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసులు ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడిని లక్ష్యంగా చేసుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు అధ్వర్యంలో ఒంగోలు టు టౌన్ సీఐ యం శ్రీనివాసరావు, ఒంగోలు సబ్ డివిజన్‌లోని 8 మంది ఎస్ఐలు, 42 మంది పోలీస్ సిబ్బంది ఒంగోలు టౌన్‌లోని బాలాజీ నగర్, పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం ఆపరేషన్ వజ్రా ప్రహార్‌లో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీలలో భాగంగా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇళ్లు, దుకాణాలు, పాత ముద్దాయిల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 12 బైక్‌లు, 6 ఆటోలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు గంజాయి సహా అన్ని రకాల మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసైతే వ్యక్తి ఆర్థికంగా, కుటుంబపరంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తి తన చర్యలపై నియంత్రణ కోల్పోయి అనేక అనర్థాలకు గురయ్యే ప్రమాదం ఉందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు అక్రమ రవాణా, విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల కాల్స్‌కు స్పందించి ఓటీపీలు చెప్పవద్దని హెచ్చరించారు. అలాగే ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, ఆధార్ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పే మోసగాళ్లను నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రజలతో కలిసి "మత్తుకు దూరంగా ఉండాలి-మత్తు లేని సమాజాన్ని నిర్మిద్దాం" అనే ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులు లేదా డయల్ 112 లేదా పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102266 తెలియజేయాలని ప్రజలను కోరారు.








## 21న విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు ఈఈ శ్రీనివాసులు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 19)**

ఈ నెల 21వ తేదీన మంగళవారం విద్యుత్ అదాలత్, వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు దర్శి విద్యుత్ ఈఈ పాలగిరి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సిజిఆర్ఎఫ్, ఏపీ సీపీడీసీఎల్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులో శ్రీ మంజునాథ ఫంక్షన్ హాల్ నందు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కన్స్యూమర్స్ గ్రీవెన్స్ ఫోరమ్స్ చైర్మన్ జస్టిస్ ఎన్ విక్టర్ ఇమ్మానియేల్, ఫోరం సభ్యులు, ఒంగోలు ఆపరేషన్స్ ఎస్ఈ కె వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు హాజరవుతారన్నారు. దర్శి డివిజన్లోని పొదిలి, దర్శి, దొనకొండ, కొనకనమిట్ల, మర్రిపూడి, తాళ్లూరు, ముండ్లమూరు, కురిచేడు మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్, పూర్తి అడ్రసు, సెల్ నెంబర్‌తో అర్జీలు సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయంలో హెచ్చు, తగ్గులు మీటర్ సమస్యలు, బిల్లుల సమస్యలు విద్యుత్ సరఫరాకి సంబంధించిన ఇతర అన్ని సమస్యలు ఈ సమావేశంలో నమోదు చేసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఆర్ఎంపీ, పీఎంపీల కోసం వైద్య అవగాహన సదస్సు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 19)**

వైద్య సేవలను మెరుగుపరచడం, రోగులకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా పొదిలి ఒంగోలు రోడ్ లోని లక్ష్మీ శ్రీనివాస హాస్పిటల్ నందు ప్రత్యేక సదస్సును నిర్వహించారు. పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల, బేస్తవారిపేట ప్రాంతాలకు చెందిన ఆర్ఎంపీ , పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ హాజరై వైద్య వృత్తిలో ఉన్న బాధ్యతను, సేవా దృక్పథాన్ని గుర్తు చేశారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు, వైద్య రంగంలో వస్తున్న ఆధ్యాత్మిక మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, రోగి పరిస్థితి విషమంగా ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూరాలజిస్ట్ అబ్బూరి రవీంద్రబాబు, కార్డియాలజీ వైద్యులు రాజశేఖర్‌రెడ్డి, గైనకాలజిస్ట్ రాజ్యలక్ష్మి, పీడియాట్రిక్ వైద్యులు మనిధర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 20 నుంచి 26వ తేదీ వరకు జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బల ప్రదర్శన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)**

స్వర్గీయ మండవ వెంకట్రావు మెమోరియల్, పెనుబోతు వీరయ్య చౌదరి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు వద్ద ఈనెల 20 నుండి 26 వరకు జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజముల బల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బల ప్రదర్శన కి సంబంధించిన కరపత్రమును నిర్వాహకులు గుమ్మడి సాయిబాబా, పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), కామేపల్లి శ్రీనివాసరావు తదితరులు ఆవిష్కరించి వివరాలు తెలిపారు. 20వ తేదీ సాయంత్రం మొదటి రోజు పోటీలను సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వారం రోజులపాటు జరగనున్న ఈ పోటీలలో రాష్ట్ర మంత్రులు, నాయకులు, ప్రముఖులు పాల్గొంటారన్నారు. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి స్టార్ట్ అవుతాయని, జూనియర్ సీనియర్ విభాగాల్లో జరిగే పోటీలలో బహుమతులు ప్రధానోత్సవంతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్క ఎడ్ల జతకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనే ఎడ్ల జతల యజమానులకు, రథసారథిలకు ఉచిత భోజన వసతి కలదని తెలిపారు. 'జాక్‌పాట్ ప్రైస్ కింద సంతనూతలపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్), సహకారంతో బుల్లెట్ బండిని బహుమతిగా అందజేయడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి రైతులు, ఒంగోలు గిత్తల యజమానులు పాల్గొని ఈ పోటీలను జయప్రదం చేయాలన్నారు. మీడియా సమావేశంలో నిర్వాహకులు గుమ్మడి సాయిబాబా, కామేపల్లి శ్రీనివాసరావు, దివి పున్నారావు పెనుబోతు సునీల్ బాబు, పెనుబోతు శ్రీనివాసరావు, పెనుబోతు హనుమంతరావు, కాటా శ్రీనివాసరావు, కాటా రంగారావు, తాళ్లూరి కృష్ణారావు, తాళ్లూరి జగ్గయ్య, పాలడుగు మురళి, మల్లికార్జున్, వద్దినేని వెంకట శేషయ్య, షేక్ ఖాజావలి, జెసిపి ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.





# నగరంలో టీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు

## చలివేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

సమాజ సేవలో డీజేఆర్ ట్రస్ట్ మరోమారు దాతృత్వాన్ని చాటుకుంది. అధిక ఉష్ణోగ్రతల భారీ నుంచి ప్రజలకు వేసవి తాపాన్ని తగ్గించుకునేందుకు డీజే ఆర్ ట్రస్ట్ ద్వారా నగరంలో మజ్జిగ, త్రాగునీటి చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. నగరంలోని రిమ్స్ హాస్పిటల్, ప్రకాశం భవనం కోర్టు సెంటర్, కర్నూల్ రోడ్డు, పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఆయన సతీమణి దామచర్ల నాగ సత్యలత వారి కుమార్తెలు అనీషా లక్ష్మీ, తనూజా లక్ష్మీ ప్రారంభించి ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ అధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న తరుణంలో ఒంగోలు నగరంలో డీజే ఆర్ ట్రస్ట్ ద్వారా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశామని వాటి ద్వారా సాయంత్రం వరకు మంచినీటి తోపాటు మజ్జిగను అందిస్తామని తెలిపారు. ప్రధాన కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వాటిని వేసవి కాలం ముగిసే వరకు కొనసాగిస్తామని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, నాగ సత్యలత దంపతుల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్‌ను జనార్ధన్ దంపతులు కట్ చేశారు. పలువురు పార్టీ శ్రేణులు వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జి సిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ నామినేని కిరణ్ కుమార్, గడ్డం ఆదినారాయణ, ఐ మారుతిరావు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, క్లాసిక్ వెంకటేశ్వర్లు, పాలపర్తి లక్ష్మీనారాయణ, పప్పు శ్రీనివాసరావు, ఆర్ల వెంకటరత్నం, లక్కవరపు అరుణ, మేరీ రత్నకుమారి, ఈవీఎస్ లక్ష్మి, గుంజి విజయలక్ష్మి, యాలటూరి రవి, షేక్ సిద్దిక్ (బబ్లు), తిప్పరపల్లి రవితేజ, గుంటూరు రాంబాబు, రాజేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అగ్ని ప్రమాదాలపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 19)

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 6వ రోజు ఆదివారం బద్వేల్ సీమాంక్ ప్రభుత్వ హాస్పిటల్ యందు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని అగ్నిమాపక ఇన్చార్జ్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో హాస్పిటల్ డాక్టర్స్, నర్స్, పలువురు సిబ్బందికి అగ్నిమాపక సిబ్బంది పలు రకాల విన్యాసాలతో ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా సురక్షితంగా బయటపడాల అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక ఆఫీసర్ చంద్రుడు మాట్లాడుతూ ఆస్పత్రిలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఒక్కసారిగా గుంపులు గుంపులుగా బయటకు రాకుండా ఒక లైన్ పరంగా పై అంతస్తు నుంచి కిందికి రావడం వలన సురక్షితంగా అందరూ బయటికి రాగలుగుతారన్నారు. అలాకాకుండా గుంపులు గుంపులుగా ఎప్పుడైతే ఒక్కసారిగా అందరూ బయటకు రావాలని చూస్తారో అలాంటప్పుడే భయంతో అనేకమంది ఇబ్బందులకు గురవుతారన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది పలు రకాల విన్యాసాలతో ఆసుపత్రి సిబ్బందికి తెలియచేశారు అలాగే అగ్నిమాపక కరపత్రాలను హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బందికి అందజేశారు. అగ్ని ప్రమాదాల నివారనే లక్ష్యంగా అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని కావున అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకొని ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు మనోధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి,డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ మహేష్, డాక్టర్ ప్రత్యూష, అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాసులు, పాములేటి నాయక్, చెన్నయ్య, ప్రభాకర్‌రావు, మాబురెడ్డి, బాలయ్య, రాజశేఖర్, రాజుతో పాటు పలువురు హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్స్ పాల్గొన్నారు.





# పేద, మధ్యతరగతి ప్రజలకు హెల్త్ కార్డులు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఒపీ, హెల్త్ కార్డులను పంపిణి చేశారు. స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెప్మా పీడీ విజయలక్ష్మి, జబర్దస్త్ అప్పారావు, ఆయన సతీమణి సుబ్బలక్ష్మి, డాక్టర్ గోనుగుంట బ్రహ్మానందం, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, సంస్థ వ్యవస్థాపకులు ఎన్ఎం సుభాని, కృపా సత్యం చేతుల మీదుగా హెల్త్ కార్డులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఒంగోలు పట్టణంలోని 40 ప్రముఖ హాస్పిటల్ లో ఉచిత ఓపి, ఉచిత వైద్యం ఈ హెల్త్ కార్డు ద్వారా జరుగుతుందని పేర్కొన్నారు. హెల్త్ కార్డు పొందేందుకు రూ.300 రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ఈ హెల్త్ కార్డు ద్వారా ఏడాది పాటు ఉచిత వైద్య సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.







# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 19)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం వినుకొండ నియోజక వర్గంలో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల షెడ్యూల్‌ను విడుదల చేస్తూ, ఉదయం 8 గంటలకు దేవాలయాల్లో సర్వమత ప్రార్థనలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అనంతరం 9 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, 9:30 గంటలకు చీఫ్ విప్ కార్యాలయంలో కేక్ కటింగ్, ఉదయం 9:30 గంటలకు మానవతా దృక్పథంతో అవయవ దాన శిబిరం, 10 గంటలకు పేదలకు తోపుడు బండ్ల పంపిణీ ఉంటుందని వివరించారు. ఉదయం 11 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ వేడుకలు, 11:45 గంటలకు అన్నా క్యాంటీన్ విజిట్ నిర్వహించనున్నారు. , సాయంత్రం 6 గంటలకు యువతతో ప్రత్యేకంగా యూత్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాల్లో అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 19)

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 70వ జన్మదినం సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నెల్లూరులోని ఎంపీ నివాసానికి వెళ్ళి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, రాజకీయరంగంలో ఉన్నత పదవులు చేపట్టాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, కందుకూరు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, ఆర్యవైశ్య నాయకుడు మురారిశెట్టి సుధీర్, తదితరులు ఉన్నారు.

# డి లిమిటేషన్ బిల్లు కాకుండా 2023 మహిళ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టాలి

## విద్యా, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రాతి పదికన రిజర్వేషన్‌లు పెంచాలి

## దళిత నేత నీలం నాగేంద్రరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)**



2023లో ఆమోదం పొందిన మహిళా బిల్లును అమలు చేయకుండా డీలిమిటేషన్‌తో ముడి పెట్టి పార్లమెంటులో సీట్లు పెంచి ప్రధాని మోడీ మరలా మహిళా బిల్లు ప్రవేశపెట్టడం ఉత్తరాది మాయాజాలమని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర ఆరోపించారు. ఆదివారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ 2011 జనాభా లెక్కలతో 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన విషయాన్ని మోడీ ప్రభుత్వం మర్చిపోయినట్లు ఉంది అన్నారు. ప్రస్తుతం ఉన్న 543 ఎంపీ సీట్లను 850 పార్లమెంట్లు సీట్లుగా పెంచి ఉత్తర భారత దేశ ఆధిపత్యాన్ని దక్షిణ భారతదేశంపై అణిచివేయడానికి మోడీ మహిళా బిల్లు ముసుగులో పెట్టిన మాయావి మహిళా బిల్లు అన్నారు. 30 ఏళ్ల క్రితమే మహిళా బిల్లు రూపుదిద్దుకొని పార్లమెంట్లోకి ప్రవేశించింది అన్నారు అప్పటినుండి ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు సదరు మహిళా బిల్లులో రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళనలు జరుగుతున్నాయన్నారు. మహిళలకు కల్పిస్తున్న 33 శాతం రిజర్వేషన్లలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు రిజర్వేషన్ లేకుండా పెట్టిన అగ్రకుల మహిళా రిజర్వేషన్లను అనేక రాష్ట్రాలు పార్టీలు అడ్డుకున్నాయి అన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో కేవలం ఎస్సీ ఎస్టీలకు మాత్రమే అసెంబ్లీ పార్లమెంటు సీట్లు రిజర్వేషన్ కోట కింద దక్కుతున్నాయన్నారు. కానీ బీసీ ఓబీసీ మైనార్టీలకు. ఆయ పార్టీల దయాదాక్షణం మీద స్థానిక కులాల బలాలని బట్టి సీట్లు కేటాయిస్తున్నారు అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఉన్న పురుషులు చనిపోయినప్పుడు మాత్రమే సానుభూతి ఓట్ల కోసం వారి భార్యలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు ఇస్తున్నారు అన్నారు. 1950లో కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా భీమ్రావు రామ్ జి అంబేద్కర్ సర్వ రంగాల్లో మహిళలకు సమాన హక్కులు ఉండాలని ప్రవేశ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లును ఆనాటి ప్రధాని నెహ్రూ , గాంధీ వల్లభాయ్ పటేల్ వ్యతిరేకించడంతో ఆ బిల్లు వీగిపోయింది అన్నారు. మహిళల హక్కుల కోసం తాను ప్రవేశపెట్టిన బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకపోవడంతో కేంద్ర న్యాయ శాఖ మంత్రి కి మహిళా హక్కుల సంరక్షికుడు అంబేద్కర్ రాజీనామా చేశారన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో మణిపూర్ లో మహిళలను కాల్చి వేసిన ఘటనలో మహిళలను నగ్నంగా ఊరేగించబడిన ఘటనలపై మోడీ ప్రభుత్వంతో సహా మహిళా ఉద్ధారకులు ఎవరు మాట్లాడలేదన్నారు భారత ప్రధానులు ఎవరు చేయని విదేశీ పర్యాటనలు చేసిన విశ్వ గురువు ప్రధాన మోడీ, హోం మంత్రి అమిత్ షా కానీ మహిళలని మంటల్లో కాల్చిన మణిపూర్ ని సందర్శించలేదు అన్నారు. 2010 సంవత్సరంలో రాజ్యసభ ఆమోదించిన బిల్లును మోడీ ప్రభుత్వం అమలు చేసి ఉంటే 2024 ఎన్నికల ముందే మహిళా రిజర్వేషన్లు అమలు అయ్యుండేయి. కానీ మోడీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ను జనాభా గణన పార్లమెంటు నియోజకవర్గాల పునరవిభజనతో ముడిపెట్టి మహిళా బిల్లుకు ముసుగు వేసింది అన్నారు. మోడీ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 131 వ రాజ్యాంగ సవరణ బిల్లులో 2011 నాటి పాత జనాభా ఆధారంగా కరెక్టుగా రిజర్వేషన్లు ప్రతిపాదించడం రెండవది కులగరణ మూడు మోడీకి గొడుగు పట్టే తెలుగుదేశం వైసీపీ జనసేన పార్టీలకు నియోజిక సరిహద్దులు మార్చడం చేసింది అన్నారు. ప్రస్తుత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనాభాను పరిగణలో తీసుకోకుండా డీలిమిటేషన్ చట్టం తేవడం మోడీ ఆర్ఎస్ఎస్ మనువాద కుట్రే అన్నారు. మోడీ ప్రభుత్వానికి మహిళల రిజర్వేషన్ల పట్ల నిజాయితీ ఉంటే నియోజకవర్గాల పునర్విభజన జన గణ తో సంబంధం లేకుండా 2010 నాటి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ బిల్లులో సబ్ కోట రిజర్వేషన్ పెట్టాలి అన్నారు. పార్లమెంటు సీట్ల పెంప మీద ఉన్న శ్రద్ధ బిజెపి, తెలుగుదేశం, వైసిపి, జనసేన పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాష్ట్రాల్లో బిల్లు పెట్టాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, పత్రా బంగారం, మేడికొండ మురళి, కోలా జీవరత్నం, దేవరపల్లి గోపి, తదితరులు ఉన్నారు.

## ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సండేస్ ఆన్ సైకిల్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)**

ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం "సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా పోలీసులు నిర్వహించారు. సైక్లింగ్ సాధారణ వ్యాయామమే కాకుండా ఆరోగ్యానికి ఉత్తమమైన మార్గమని ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో వాహనాలపై అధికంగా ఆధారపడటం వల్ల వ్యాయామం తగ్గిపోతుందని, దాని ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రోజూ కొంత సమయం సైక్లింగ్ చేస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటంతో పాటు భవిష్యత్ తరాల కోసం శుభ్రమైన వాతావరణాన్ని కాపాడటానికి కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకించి పోలీస్ సిబ్బంది విధుల ఒత్తిడి నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా శక్తి, స్థైర్యం పెరిగి ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించగలమన్నారు. రోజువారీ ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతి రోజు వ్యాయామం చేయడం ఎంతో ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణారెడ్డి, ఆర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ జాంబవంత నగర్ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణానికి రూ.1,21,116 విరాళం





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 19)**

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి శ్రీ జాంబవంత నగర్ నందు నిర్మిస్తున్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నిర్మాణానికి కాలనీవాసులైన కీర్తిశేషులు దియ్యాల తిరుపాలు వీరి ధర్మపత్ని అచ్చమ్మ వీరి కుమారుడు స్వర్గీయ దియ్యాల గురువయ్య వీరి ధర్మపత్ని సుశీలమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.1,21,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులు వల్లంకొండు వెంకటరమణ, చాటకొండు వెంకట నాగేశ్వరరావుకు కుటుంబ సభ్యులైన దియ్యాల వాసు వీరి ధర్మపత్ని శివలక్ష్మి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి కాలనీవాసులు ముందుకు వచ్చి విరాళం అందించినందుకు కుటుంబానికి శ్రీరామచంద్రుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాగేంద్రబాబు, హరి, శివ, శ్రీనివాసులు, చిన్నరాజు, వెంకటేశ్వర్లు, మనోజ్, సుధాకర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఊరూరా సీఎం చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

## చంద్రన్న జన్మదినోత్సవం సందర్భంగా చెట్టుకు పట్టాభిషేకం

## కార్యక్రమంలో మొక్కల పంపిణీ

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఏప్రిల్ 19)**

నవ్యాంధ్ర నిర్మాత, అమరావతి సృష్టికర్త, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవము పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూరా వేడుకలు నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. మార్టూరు పరిధిలో తొమ్మిది పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే అధినేత పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని చెట్టుకు "పట్టాభిషేకం" పర్యావరణాన్ని పరిరక్షణ కోసం మొక్కల పంపిణీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఉమ్మడి చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో 1950 ఏప్రిల్ 20న జన్మించిన చంద్రబాబు నాయుడు, 1978లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధిగా విజయం సాధించి ప్రజాసేవకు శ్రీకారం చుట్టారు. అనంతరం మంత్రి హోదాలో సేవలందిస్తూ, 1989 నుంచి వరుసగా ఎనిమిది సార్లు కుప్పం ఎమ్మెల్యేగా గెలిచి అరుదైన రికార్డు సృష్టించారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి, దాదాపు 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా పార్టీని విజయపథంలో నడిపిస్తున్నారు. ఇంత సుదీర్ఘమైన, విశిష్టమైన రాజకీయ ప్రస్థానం దేశంలో అరుదు. వారి దూరదృష్టి, పరిపాలనా అనుభవం, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధత రాష్ట్రానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. సాంకేతికత, పారదర్శకత, సంక్షేమం అనే మూడు సూత్రాలతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. సోమవారం పర్చూరు నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరూరా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, వారికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ప్రార్థనలు చేయాలని పిలుపునిస్తున్నాను.



# నెమలయ్యకు నివాళులర్పించిన ఆకుపాటి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 19)**

జిల్లా కె ఆర్ అడ్మిన్ రాంమోహన్ తండ్రి రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు స్వర్గీయ కొంకాల నెమలయ్య ప్రథమ వర్ధంతి ఆదివారం పట్టణంలోని వారి నివాసం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, ఇతర మిత్రులు పాల్గొని నెమలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# మనువాద కార్పొరేట్ సంస్కృతిని తిప్పికొట్టండి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

మనిషిని సామూహికంగా అనాగరిక సమాజానికి దగ్గర చేస్తున్న మనువాద కార్పొరేట్ సంస్కృతికీ వ్యతిరేకంగా కవులు, కళాకారులు, ప్రత్యామ్నాయ ప్రజాసంస్కృతిని, కళారూపాలు నిర్మించాలని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం పిలుపునిచ్చారు. ఫాసిజం రాజకీయ సమస్య మాత్రమే కాదని,సాంస్కృతిక,ప్రజా కళారంగాల సమస్య మాత్రమే కాదన్నారు.కాషాయం, కారుమబ్బులు దేశ మంతట కమ్ముకున్న ఈ వేళ కవులు,కళాకారులు ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని,కళారూపాలను నిర్మించాలని ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో భాగస్వామ్యం కావాలని ఖాసీం పిలుపునిచ్చారు. ఆదివారం ఒంగోలు నగరం లో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అరుణోదయ సాంస్కృతి సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్ సమావేశానికి అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న అధ్యక్షత వహించారు. హాజరైన వారిని ఉద్దేశించి ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ మనువాదం మనుషులను సమానంగా చూడదని, వేల సంవత్సరాలుగా తోటి మనుషులను అంటరాని వారిగా,అస్పృశ్యులుగా చూసి, వెలి వాడలు నిర్మించి, దడికట్టిందని, ఆర్ఎస్ఎస్, బిజెపి అధికారంలోకి రాగానే ఫాసిజం దేశం లో మరింత వేగంగా విస్తరిస్తుంది, అందులో భాగంగానే ఇటీవల సుప్రీంకోర్టు మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించదని తీర్పునిచ్చిందని,దానివెనుక ఒక రాజకీయ లక్ష్యం కూడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు, నక్సల్బరి వసంత మేఘగర్జన స్ఫూర్తి తొ ఆవిర్భవించిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కు తెలుగునేల పై ప్రభంజనం సృష్టించిన చరిత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిర్మల,నాగరాజు, రామకృష్ణ, సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, ఏడుకొండలు, కోశాధికారి జయలక్ష్మి,సుధారాణి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న కళాకారులు తమ ఆటపాటలు, నృత్యాలతో సబికులను ఆకట్టుకున్నాయి.

నూతన కార్యవర్గం ఎన్నిక

అరుణోదయ ఏపీ రాష్ట్ర కార్యవర్గం వివరాలు..

అధ్యక్షుడు చొప్పర జాలన్న (ఒంగోలు), ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ (శ్రీకాకుళం), సి నాగరాజు (అనంతపురం), కాకర్ల అప్పారావు (ఏలూరు), డి అంజయ్య (ఒంగోలు), కె నిర్మల (విశాఖపట్నం), యస్ సోమేశ్వరరావు (శ్రీకాకుళం), శంబుడు జయలక్ష్మి (విజయవాడ). కార్యవర్గ సభ్యులుగా మార్పు మల్లేశ్వరరావు శ్రీకాకుళం, బొమ్మాళి బాలు శ్రీకాకుళం, సౌర్ర రామారావు శ్రీకాకుళం,

వి రామమూర్తి బొబ్బిలి, కె అప్పలసూరి నెల్లిమర్ల, డి ఏడుకొండలు విశాఖపట్నం, బి రామకృష్ణ విశాఖపట్నం, పాపయ్య తూర్పుగోదావరి, జి ఆదినారాయణ తూర్పుగోదావరి, యెర్రా శ్రీనివాసరావు ఏలూరు, ఎన్ ముక్కారెడ్డి, పశ్చిమ గోదావరి, కె ప్రతాప్, యల్ రమ కృష్ణా జిల్లా, యం సుధారాణి గుంటూరు, నాగభూషణం అనంతపురం జిల్లాకు చెందిన వారు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్, పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి పద్మ, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు నాంచార్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, కళాకారుల మెడసల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





## సాత్తూరు ఎన్నికల ఇన్‌చార్జిగా ఎమ్మెల్యే ఏలూరి

## తమిళనాడులో ప్రచారానికి సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 19)

తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ తరపున సాత్తూరు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఇన్చార్జిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సాత్తూరు పరిధిలో ఎన్నికల నిర్వహణ, పార్టీ సమన్వయం, ప్రచార వ్యూహాల అమలు వంటి బాధ్యతలను ఏలూరి నిర్వర్తించనున్నారు. స్థానిక నాయకత్వంతో సమన్వయం చేస్తూ ఎన్డీఏ అభ్యర్థి విజయానికి కృషి చేయనున్నారు. ఈ క్రమంలో సాత్తూరు నియోజకవర్గానికి ఎన్నికల ఇన్‌చార్జిలుగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులు వెళ్ళనున్నారు. ఇదిలా ఉండగా, సీఎం చంద్రబాబు నాయుడు రేపు మధ్యాహ్నం అమరావతి నుంచి కోయంబత్తూరు బయలుదేరి, అనంతరం సాత్తూరులో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభలో ఆయన ప్రసంగించి, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు కోరనున్నారు. తమిళనాడులో కూడా ఎన్డీఏ బలోపేతం దిశగా చంద్రబాబు పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. అనుభవం కలిగిన నాయకులను ఇన్‌చార్జ్‌లుగా నియమించడం ద్వారా ప్రచారాన్ని సమర్థవంతంగా నడిపించాలనే వ్యూహంతో పార్టీ ముందుకు సాగుతోంది.

## సామాజిక ప్రబోధాలు వేమన పద్యాలు

### అక్షర సాహితీ సమితి అధ్యక్షుడు ఎంవిఎస్ శాస్త్రి

### శ్రీగిరి బాల విహార్ విద్యార్థులకు బ్యాగులు బహూకరించిన శ్రీగిరి నిర్వాహకులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)


తెలుగు సాహిత్య చరిత్రలో వేమన మహాకవికి ప్రత్యేక స్థానం ఉందని అక్షర సాహితీ అధ్యక్షుడు ఎంవిఎస్ శాస్త్రి పేర్కొన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో ఆదివారం ఏర్పాటైన శ్రీగిరి బాలవిహార్ కార్యక్రమంలో శాస్త్రి శతక పద్యాల పరిచయ కార్యక్రమంలో భాగంగా వేమన శతక సాహిత్యం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాకవిగా పేరొందిన వేమన మహా కవి పద్యాల గొప్ప దనాన్ని తెలుగు వారికి మొట్టమొదటి సారిగా తెలియ చెప్పడంతో పాటు వేమన పద్యాలకు బహుళ ప్రాచుర్యం కల్పించిన ఘనత సిపి బ్రౌన్‌కు దక్కుతుందని శాస్త్రి వివరించారు. సమాజంలోని దురాచారాలను ఖండించడంతోపాటు ప్రజలకు వాస్తవిక విజ్ఞానాన్ని అందించేందుకు వేమన కృషి చేసారని తెలుగు సాహిత్య చరిత్రలో వేమన పేరు శాశ్వతంగా నిలుస్తుందని వెల్లడించారు, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆలూరు జై శంకర్ శ్రీగిరి బాలవిహార్ విద్యార్థులకు బ్యాగులను బహూకరించారు. వేమన శతక పుస్తకాలను అంద చేసారు. బాల విహార్ విద్యార్థులు గోవింద నామాలు హనుమాన్ చాలీసా.. భగవద్గీత శ్లోకాలతో పాటు కూచిపూడి భరత నాట్యం వంటి అంశాలలో తమ ప్రాథమిక శిక్షణలోని అంశాలను ప్రదర్శించి అలరించారు. శ్రిష్టి పద్మావతి తదితరులు నిర్వహణా సహకారం అందించారు. శ్రీ గిరి దేవస్థానం నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి దేవస్థానం, చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో ప్రతి ఆదివారం శ్రీగిరి గో క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులను విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి కోరారు.

# డ్వాక్రా సంఘాలను తీసుకు వచ్చిన సీఎం చంద్రబాబు

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 19)

మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా సంఘాలను తీసుకురావడం జరిగిందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. మహిళా సాధికారితలో భాగంగా గ్రామీణ అభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఒంగోలు టిడిపి కార్యాలయం నందు ఒంగోలు క్లస్టర్ వెలుగు వివోఏలకు చరవాణిల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఏపీఎం ప్రసాద్ అధ్యక్షత వహించారు. డిఆర్డిఏ ద్వారా చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ వివరించారు.ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా వెలుగు సిబ్బంది పని చేస్తున్నారు అని ఇప్పటికే జిల్లాలో 4వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చి దిద్దినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా సంఘాల నందు అవినీతికి తావు లేకుండా ఉండేందుకు మన డబ్బులు...మన లెక్కల యాప్ ను తీసుకువచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు ఉండాలని అంశాన్ని అన్న ఎన్టీఆర్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. మహిళా సాధికారిక కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అందులో మహిళలు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఒంగోలు నియోజకవర్గంలో 9 వేల మందిని లక్షాధికారులుగా తయారు చేశామని తెలిపారు. సిబ్బంది అవినీతికి తావు లేకుండా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.గత ప్రభుత్వం మాదిరిగా రౌడీయిజం, గుండాయిజాం తమ ప్రభుత్వంలో ఉండదని ప్రజలందరూ సంతోషంగా ఉండేలా తమ ప్రభుత్వ పాలన ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం వెలుగు వివోఏ లకు 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోలవరపు వెంకటరామయ్య, ద్వారపాకుల శ్రీనివాసరెడ్డి, కామేపల్లి శ్రీనివాసరావు, బలగాని వెంకటేశ్వర్లు, మేకల జక్రయ్య, నాళం నరసమ్మ, జంపాని రామచంద్రగౌడ్, డిపిఎం లక్ష్మీరెడ్డి, కొత్తపట్నం మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.












# అక్షయ తృతీయ సందర్భంగా సానపరెడ్డి రాధాకృష్ణారెడ్డి సహకారంతో అన్నప్రసాదం, మజ్జిగ వితరణ

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 19)**

అక్షయ తృతీయ, మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బోవిల్లవారిపల్లె గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త సానపు రెడ్డి రాధాకృష్ణారెడ్డి సహకారంతో ఆదివారం మైదుకూరు రోడ్డులో మంచినీటి చలివేంద్రం, అన్న ప్రసాదం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలకు, బాటసారులకు, అనాధలకు, అభాగ్యులకు రుచికరమైన భోజనం, స్వీట్ మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయడం సంతోష్కరమని మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు, వార్త జర్నలిస్ట్ వల్లం కొండు వెంకటరమణ, విద్యావేత్త సి వి నాగేశ్వరరావు, కొలిశెట్టి సుబ్బారావు, జొన్నలగడ్డ సుధాకర్, పెసల సుధాకర్‌తో పాటు పలువురు అన్నారు. పారిశ్రామికవేత్త సానపురెడ్డి రాధాకృష్ణారెడ్డి మానవతా దృక్పథంతో మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, అక్షయ తృతీయ సందర్భంగా పలువురికి అన్న ప్రసాదం, మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి తన మానవత్వాన్ని చాటుకోవడం అభినందనీయమని ఆయన సేవలను పలువురు కొనియాడారు. సానుపురెడ్డి రాధాకృష్ణారెడ్డి ఆధ్యాత్మిక కార్యక్రమాలకే కాకుండా ఆసరా కోల్పోయిన అనేక మందికి సహాయ, సహకారాలు అందించడమే కాకుండా అక్షయ తృతీయ పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయడం వారి గొప్ప మనసుకు పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల జాంబవంత నగర్ కోదండ రామాలయానికి శ్రీ రాములు వారి పంచలోహ విగ్రహానికి వారి వంతు సహాయం అందించడమే కాకుండా బవిల్లవారిపల్లె గ్రామంలో గ్రామ ప్రజలకు ఉచితంగా ఆరో ప్లాంట్ ద్వారా మంచి నీటిని కూడా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సేవా కార్యక్రమాలకు మారుపేరుగా సానపురెడ్డి రాధాకృష్ణారెడ్డి బద్వేల్ ప్రాంతంలో అందిస్తున్న సేవలు సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. రాధాకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు స్వామివారి అనుగ్రహం ఉండాలని రాబోవు రోజులలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి డాక్టర్ మునగా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



**అక్షయ పుణ్య ప్రాప్తి**

సానపు రెడ్డి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్షయ తృతీయ రోజున చేసే ఏ చిన్న దానమైనా కోటి రెట్లు ఫలితాన్నిస్తుందన్నారు, ముఖ్యంగా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం వల్ల పుణ్యఫలం ఎప్పటికీ ఉంటుందన్నారు. అక్షయ తృతీయ రోజున అన్నదానం చేయడం వల్ల పితృ దేవతలు శాంతిస్తారని, వారి ఆశీస్సులు కుటుంబంపై ఉంటాయన్నారు. పురాణాల ప్రకారం, ఈ రోజే కుచేలుడు కృష్ణుడిని కలిసి అటుకులు సమర్పించి అపారమైన సంపదను పొందాడు. కాబట్టి ఈ రోజున పేదలకు అన్నదానం చేయడం వల్ల ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు తొలగి, లక్ష్మీదేవి కటాక్షం కలుగుతుందని విశ్వసిస్తారన్నారు.

**మానసిక ప్రశాంతత :**

ఇతరుల ఆకలిని తీర్చడం ద్వారా వచ్చే తృప్తి, సంతోషం మనసుకి ఎంతో ప్రశాంతతను ఇస్తుంది. ఇది సామాజిక బాధ్యతగా కూడా ఎంతో గొప్ప పని. ఈ రోజే అన్నపూర్ణా దేవి అవతరించినట్లు కూడా చెబుతారన్నారు. అందుకే అన్నదానం చేయడం వల్ల ఆ తల్లి అనుగ్రహంతో ఆ ఇంట్లో ఎన్నటికీ ఆహారానికి కొరత ఉండదని భక్తుల నమ్మకం. అని వారు పలువురికి అక్షయ తృతీయ శుభాకాంక్షలు తెలిపారు.






# యువతకు ఆదర్శంగా పిన్నిక శివ కుమార్ యాదవ్

## సేవా రంగంలో మరో మైలురాయి
## సేవతో సత్తా చాటిన పిన్నిక శివ
## స్ఫూర్తి ప్రదాత అవార్డు 2026 సొంతం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం , ఏప్రిల్ 19)**

మార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ , పావని చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక స్ఫూర్తి ప్రదాత సోషల్ సర్వీస్ అవార్డు 2026ను టిడిపి నాయకుడు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య పిన్నిక శివకు ఘనంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పివిసి అంజనీ కుమారి (సీనియర్ సూపరింటెండెంట్, సీఎస్సీ కోర్టు, హైదరాబాద్, తెలంగాణ), ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.ఎస్. నారాయణరెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు గొట్టెముక్కల చెన్నకేశవులు, బి.ఏ. రాజాస్వామి చేతుల మీదుగా శివ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత పిన్నిక శివ మాట్లాడుతూ, తాను స్వచ్ఛందంగా, ఆధ్యాత్మిక దృక్పథంతో సమాజ సేవలో పాల్గొంటున్నానని, తన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తనకు ఈ అవార్డు ప్రదానం చేసిన నిర్వాహకులు గొట్టెముక్కల చెన్నకేశవులు, రాజాస్వామి గార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు విషయం తెలిసిన వెంటనే పిన్నిక శివకు స్నేహితులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు, టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.

# పెదగంజాం బీచ్‌కు బస్సు సర్వీసు ఏర్పాటుకు చర్యలు




**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 19)**

అద్దంకి పట్టణం నుంచి మేదరమెట్ల, పమిడిపాడు గ్రామాల మీదుగా పెదగంజాం బీచ్ వరకు బస్సు సర్వీసును ప్రారంభించేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆదివారం డిపో మేనేజర్ రామ్మోహన్ రావు, టిడిపి సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ జాగర్లమూడి జయకృష్ణతో కలిసి ప్రతిపాదిత రూట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ, స్థానిక ప్రజల అవసరాలు, రవాణా సౌకర్యాల లోపాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బస్సు సర్వీసును ప్రారంభించనున్నట్లు తెలిపారు. పెదగంజాం బీచ్‌కు వెళ్లే పర్యాటకులు, సమీప గ్రామాల ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.సొసైటీ చైర్మన్ జాగర్లమూడి జయకృష్ణ మాట్లాడుతూ.. ఈ రూట్‌లో బస్సు సర్వీసు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని అధికారులు స్పందించడం సంతోషకరమని పేర్కొన్నారు.

బస్సు సర్వీసు ప్రారంభమైతే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు పర్యాటకాభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఈ బస్సు సర్వీసు ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు జాగర్లమూడి జయకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎంపీ వేమిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 19)**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నేతలకు కేక్ తినిపించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ, సేవా రంగాల్లో సేవ చేస్తూ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద మనసుతో సహకరిస్తున్నారని చెప్పారు. ఎంపీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, పార్టీ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిత్సవ భాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పార్టీ నేతలు ముచ్చు వేణు, చుండూరు శ్రీను, షేక్ ఫిరోజ్, కల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి రమణయ్య, నల్లూరి సూర్యనారాయణ, షేక్ నజీర్, ఘట్టమనేని సుబ్బారావు, నీలిశెట్టి శివరామకృష్ణ, గుమ్మా శివ, ఇతర నాయకులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com